# రాయబారం

## శాస్త్రుల్లు



అప్పటికి నేను డిప్యూటీ కలక్టరుగా రిటైరయి ఒక నెలరోజులవుతుందేమో. ఆ రోజు ఉదయం కాఫీ తీసుకుని పేపరుచూస్తూ యీజీ చైర్లో కూర్చుని ఉన్నాను.

"ఏమండీ ! యిది విన్నారా ? రమాదేవి పెళ్ళి ఆగిపోయిందిటండీ" అని ఆశ్చర్యంగా చెప్పింది శ్రీమతి నా దగ్గరకు వచ్చి.

నేను నిర్ఘాంతపోయేను.

"ఎం ! ఎందువల్ల !"

"ఏమో తెలియదండీ. విన్నరాత్రే వచ్చేరుట పాపం గోపాలరావుగారు ఊరినుండి. వారి పనిమనిషి యిల్లా వెడుతూ యిప్పుడే చెప్పింది."

గోపాలరావుగారు ఆ ఊరిలోని సంపన్న గృహస్థుల్లో ఒకరు. బాగా చదువుకున్నవారైనప్పటికీ పిత్రార్జితం బాగా కలవారవడంచేత ఉద్యోగం చేయడం యిష్టంలేక స్వంత ఊరిలోనే వ్యవసాయం చూసుకుంటూ ఉండిపోయేరు. ఆయన భార్య సావిత్రమ్మ ఉత్తమ యిల్లాలు. చాలా ఉన్నతాశయాలుకల ఆ దంపతులు ఆ ఊరిలో చాలా పేరు ప్రఖ్యాతులు సంపాదిం సుఖంగా కాలం గడువుకుంటున్నారు. వారికి ఒకలేక కలిగినబిడ్డ రమాదేవి. ఆ ఊరిలోనే కాలేజీలో బి. యే. ప్యాసయ్యింది. చాలా అందమైనదీ, సరళమైన స్వభావం కలదీను ఆమె. ఆ బిడ్డను చూసుకుని తల్లి దండ్రులు ప్రాణాలన్నీ ఆమెపై పెట్టుకునే కాలం గడుపుతున్నారు. ఈ మధ్య ఆమెకు వివాహం చేయాలని చేసిన ప్రయత్నం ఫలించిందనీ, రూపవంతుడూ, మంచి ఉద్యోగంలో ఉన్నవాడూ అయిన వరుడు లభించేడనీ, వారం రోజుల క్రితం కనపడినప్పుడు నాతో చెప్పేరు గోపాలరావుగారు. వివాహ ముహూర్తం కూడా చాలా దగ్గర్లోనే ఉందనీ ఆ ప్రయత్నాల్లోనే తను ఉన్నాననీ ఎంతో ఆనందంగా అన్నారు. కాని యింతలో యీ ఉపద్రవ మేమిటో నా కర్థం కాలేదు. ఈ వార్త కనక నిజమైతే యింక రమాదేవికి వివాహం చేయగలరా రావుగారు ? ఆడపిల్ల పెళ్లి ఆగిపోయిందంటే మళ్లీ ఆమెకు వివాహం నిశ్చయించడం యిప్పటి సంఘంలో ఎంత కష్టమో నాకు తెలుసును.

వెంటనే చొక్కా, కండువా వేసుకుని గోపాలరావుగారింటికి వెళ్లేను. ఆయనా, భార్యా లోపల ఉన్నారు. నేను వచ్చేనని తెలిసి గోపాలరావుగారు సావిట్లోనికి వచ్చేరు.

"నమస్కారం రావుగారూ !"

"నమస్కారమండీ. దయచేయండి." అంటూ కుర్చీ చూపించేరు కూర్చోమని. ఆయన చాలా దిగులుగా ఉన్నారు.

"రావుగారూ ! ఏదో వార్త విన్నాను యిప్పుడే. అది నిజమేనా ?" అన్నాను నెమ్మదిగా.

"అవునండీ. నిజమే. విన్నరాత్రే వచ్చేను అక్కడ నుండి."

"కారణం ?"

"ఏం చెప్పమంటారు ? మా కర్మ అంతే. అంతకన్నా మేమేం చెప్పగలమండీ."

ఇంతలో సావిత్రమ్మగారు కాఫీ తీసుకు వచ్చి టీపాయ్ మీద పెట్టేరు — మాట్లాడలేక నోటిలో కొంగు పెట్టుకుని గోడవారగా నిలుచుండి పోయేరు

"బాధ పడకండమ్మా ! ఏంచేస్తాం, ఈ సంగతి నేను చూస్తాను. ఇంతవరకూ వచ్చేక వాళ్లు యిల్లా అనడానికి వీల్లేదు. నేను వెళ్ళి మాట్లాడతాను కదా ! మీరేమీ బెంగపడకండి. ధైర్యంగా ఉండండి. రమాదేవి బాధ పడుతుంది, జాగ్రత్తగా చూసుకోండి."

"అది కాదండీ శాస్త్రిగారూ ! వారెంత మొండిగా వాదించేరనుకున్నారు ! ఎంత చెప్పినా వినిపించుకున్నారు కాదు." అన్నారు గోపాలరావుగారు.

"మరేమీ ఫర్వాలేదు. అన్నీ నేను చూసుకుంటాను. మీరు దిగులుపడకండి" అని వారికి ధైర్యం చెప్పి రావుగారిని నాతో మా యింటికి తీసుకు వచ్చేను.

"రావుగారూ ! అసలు విషయమేమిటి ? ఏం జరిగింది ? వివరాలన్నీ దయచేసి చెప్పండి" అని అడిగేను మా యింటి దగ్గర. చాలా బలవంతంమీద యీ క్రింది విషయాలు చెప్పేరాయన.

"జగన్నాధరావుగారని విజయవాడలో ఎగ్జిక్యూటివ్ యింజనీరుగా పనిచేస్తున్నారు. ఆయనే వరుని తండ్రి. వరుడు కూడా ఎమ్.టెక్. ప్యాసయి హైదరాబాదులో ఉద్యోగం చేస్తున్నాడు. వారి



ఇటీవల జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంక్ (హైదరాబాద్) రిక్రియేషన్ క్లబ్ వార్షికోత్సవము సందర్భంగా వేదికపై శ్రీ పి రఘునాథరావు (క్లబ్ అధ్యక్షులు), శ్రీ యు. బి రాఘవేంద్రరావు, ఐ. ఎ. ఎస్. (బ్యాంక్ మేనేజింగ్ డైరక్టర్), శ్రీమతి యు. బి. భారతి (ముఖ్య అతిథి), శ్రీ హీరాలాల్ (క్లబ్ కార్యదర్శి) లని చిత్రంలో చూడవచ్చు

వారి కుటుంబానికి చాలా కష్టం కలుగుతుంది నిజమే కాని నన్ను మాత్రం ఏం చెయ్యమన్నారు? ఇంతవరకూవచ్చేక యీ వివాహం జరిపించడానికి నాకు మనస్సు ఎల్లా ఒప్పుతుంది చెప్పండి? ఈ విషయం ఎవ్వరికీ చెప్పలేదు నా భార్యకుకాని, మా అబ్బాయికి కాని ఈ విషయాలు తెలియవు. ఏదో జాతకాలు కుదరవన్నారని చెప్పేను. మా వాడు బాధపడ్డాడు. ఇది ముందే యెందుకు చూసుకోలేదని నా మీద నేరారోపణ చేసేడు సరే ఏమైతేనేమి అవన్నీ నేనే భరించి ఈ సంబంధం నిరాకరించవలసి వచ్చింది విషయాలు మీరు అడిగేరు కనుక పూర్తిగా మీకు చెప్పవలసి వచ్చింది అదిన్నీగాక ఎవరితోనో చెప్పకుంటే కాని యీ బాధ నేను మనస్సులో భరించలేకపోతున్నాను. ఈ పరిస్థితులలో నన్ను ఏమి చేయమన్నారో, నేను చేసిన పని యెంతవరకూ సమంజసమో మీరు బాగా ఆలోచించండి. నేను చేసినది పొరపాటైతే క్షమార్పణ కోరుకుంటున్నాను అంతకన్నా ఏమి చేయడానికి తోచలేదు ''

ఈ విషయాలన్నీ విని నేను నిర్విణ్ణుడ్నైపోయేను. ఇంక నేనేమీ ఆయనకు సమాధానం చెప్పలేకపోయేను. కాని యింతవరకూ వచ్చేక ఈ విషయమేదో పూర్తిగా తెలుసుకోవాలని అనిపించింది నాకు అక్కడనుండి బయల్దేరి రాఘవరావు ఉన్న ఊరు వెళ్లాను అతడిని యింటివద్ద కలుసుకున్నాను. అతడు అవివాహితుడని నాకు తెలుసును. కాని ఒక పాతిక సంవత్సరాల వయస్సుకల యువతి కూడా అతడితో యింటిలో ఉన్నది. అప్పుడు నా కనిపించింది పొరపాటువల్ల రమాదేవి పేరు యిందులో యిరుక్కుందేమోనని.

## ''రాయబారం''

''చూడండి రాఘవరావుగారూ ! మీ బావగారి ఊరునుండే వచ్చేను నేను మీ మేనకోడలు రమాదేవి వివాహం నిశ్చయమైనట్లు మీరు తెలుసునను కుంటాను ?''

''అవునండి శుభలేఖ వచ్చింది చూసేను ''


''ఇప్పుడా వివాహం ఆగిపోయింది ''

''అల్లాగునా ! ఎందువలన ?''

''మీ వల్లనే.''

''అంటే !''

జరిగిన విషయం పూర్తి వివరాలతో అతడికి చెప్పేను.



''బాగుంది. అయితే నా ఉత్తరం పనిచేసిందన్న మాట'' అన్నాడు సంతోషంగా.

నేను అవాక్కయిపోయేను.

''చూడండి. మీరెవరో నాకు తెలియదు. అయినప్పటికీ మీరు పెద్దవారు కనుక గౌరవమిచ్చి మాట్లాడుతున్నాను, ఈ వివాహం చెడగొట్టడానికి నేనే ఆ ఉత్తరం వ్రాసేను. ఎందువల్లనని మీరు అడుగుతారు. చూడండి — రమాదేవి నాకు అక్క కూతురు, నాకు చిన్నతనం నుండీ కూడా రమను పెండ్లి చేసుకోవాలని ఉండేది. నేను మా బావగారినీ అక్కయ్యనూ రెండు సంవత్సరాల క్రితం వరకూ యెంతగా ప్రాధేయపడి అడిగేనో రమను నాకిచ్చి వివాహం జరిపించమని. వారందుకు ఒప్పుకోలేదు. నన్ను నానా చీవాట్లూ పెట్టేరు. నాకులేని దుర్గుణం లేదన్నారు. నిజమే. రమ నిచ్చి పెండ్లి చేస్తే అన్నింటినీ వదలి రమను పువ్వుల్లో పెట్టి చూసుకుంటానన్నాను. వినలేదు. నన్ను చాలా చులకనగా చూసేరు. నాకన్నా పెద్ద సంబంధం చేయగలరా వాళ్ళు ? చూడండి నేనూ మంచి ఉద్యోగంలోనే ఉన్నాను. అందరికన్నా ఎక్కువగానే సంపాదిస్తున్నాను నేనూ అందమైన యువకుల్లోనే లెక్క. నన్ను కాదని రమను యింకొకరికిస్తేంటే నేనెల్లా సహించగలను చెప్పండి ? అప్పటి నుండి అనగా వారు నన్ను కాదన్నప్పటి నుండి యీ పధకం వేసేను ఈ అమ్మాయి ఎప్పుడూ నాకూడానే ఉండేది. మేము మకాంచేసిన బంగాళాల్లోనూ హోటళ్లలోనూ కూడా రమాదేవి పేరే రిజిష్టర్లలో వ్రాసేవాడిని ఆ విధంగా రికార్డు పుట్టించేక యింక నాకు యేమీ అధైర్యం లేకపోయింది ఇప్పుడింక రమకు ఎల్లా పెళ్ళి చేస్తారో చూడాలని నిశ్చయించుకున్నాను. శుభలేఖ రాగానే వివరాలతో ఉత్తరం వ్రాసేను అంతే మిగిలిన విషయాలు మీకు తెలుసును ఇదంతా నాకు రమాదేవి మీదుండే ప్రేమవల్లనే కాని మరేమీకాదు ఇంక ఏ వరుడూ రమను వివాహం చేసుకోడు నాకు తెలుసును కాబట్టి మీరు పెద్దవారు అనుభవజ్ఞులు అందువలన మిమ్మల్ని నేను ప్రార్థించేదేమిటంటే మీరు వెళ్లి మా బావగారితోనూ, అక్కయ్యతోనూ చెప్పి రమను నాకిచ్చి పెండ్లి చేయమనండి నేను తప్ప యింకెవరూ ఆమెను వివాహం చేసుకోడని మీకూ తెలుసును. మీరివన్నీ చెప్పేక వాళ్ళూ తెలుసుకుంటారు. అందువల్ల యింక రమకు పెండ్లి యింకొకనితో కానివ్వను నేనే వివాహం చేసుకుంటాను మీరీ బాధ్యత వహించి మా బావనూ అక్కయ్యనూ ఒప్పించండి. ''

ఇంతటి దుర్మార్గుడైన రాఘవరావు యెదుట ఉండలేకపోయేను. వెంటనే లేచి కోపంతో నాకు తోచినట్లు అతడిని దూషించి బయటకు వచ్చేసేను లోపలనుండి వాళ్లిద్దరూ పకపక నవ్వడం వినపడింది

ఇంటికి వెళ్లి విషయాలన్నీ గోపాలరావుగారికీ, సావిత్రిగారికీ చెప్పేను. వారు హతాశులై కృంగిపోయేరు.

''శాస్త్రిగారూ, మీరు తీసుకున్న శ్రమకు చాలా కృతజ్ఞులం. కాని వాడికి రమను యిచ్చేబదులు మెడకు రాయి కట్టుకుని ఏ గోదావర్లోనో దిగడం మంచిదండి'' అన్నారు గోపాలరావుగారు ★